# వినియోగహక్కు

E-mail:
viniyogahakku@gmail.com
ఎడిటర్–డివి. లక్ష్మీనారాయణ
సెల్ - 9948774542

viniyogahakku
consumers news website
www. viniyogahakku.com

మే 2018 గుంటూరు


## కొందరి అవినీతి మరికొందరికి ఆసరా

మన దేశంలో అవినీతి కారణంగా ఎన్నో జీవితాలు అర్ధాంతరంగా ముగుస్తున్నాయి. అవినీతి ఎందరి జీవితాల్లోనో చిచ్చు రేపుతోంది. మరెన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తోంది. అంధరిని కష్ట,నస్టాలకు గురిచేస్తోంది. అవినీతితో సర్దుకుపోవాల్సిన, కలిసి జీవించాల్సిన దుస్థితిలో కొందరి అవినీతి మరికొందరు నిర్భాగ్యుల జీవితాలకు ఆసరాగా నిలుస్తోంది. ఇది మరోకోణం. ఉదాహరణకు...ప్రభుత్వ వైద్యశాలల్లో అడుగడుగునా డబ్బు వెదజల్లితే మంచి వైద్యం లభించి ప్రాణాలు నిలుస్తాయి. ప్రయివేట్ కార్పోరేట్ వైద్యశాలల్లో అయ్యే ఖర్చులతో పోల్చుకుంటే ప్రభుత్వ వైద్య శాలల్లో మామూళ్ళకు ఖర్చుచేసే డబ్బు 4 వ వంతు మాత్రమే. అంటే మొత్తం ఖర్చు భరించలేని వారికి 4వ వంతు ఖర్చుతో వైద్యనారాయణులు వైద్య సేవలు అందిస్తున్నారు. వాళ్ళ అవినీతి 4వ వంతు భరించగలిగిన వారిని ఆదుకొంది. ఆ మాత్రం ఖర్చు సైతం భరించలేని వారికి వరలోక ప్రాప్తి కల్పిస్తున్నారు. తద్వారా అన్ని బాధలనుండి నిర్భాగ్యులకు విముక్తి కల్పిస్తున్నారు. కాబట్టి అభాగ్యుల దృష్టిలో ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది,.కనిపించే దైవాలు. అలాగే నిత్యావసర వస్తువులకు సంభంధించి ....అనర్హూరులు సైతం బియ్యం కార్డులు పొందారు. అర్హత ఉన్నా కార్డులేనివారు ఎందరోఉన్నారు. అర్హులు ఎవరో అనర్హులు ఎవరో అధికారలకు ,రాజకీయ నాయకులకు తెలుసు. రాజకీయ ప్రయోజనాల దృస్ట్యా అనర్హుల తొలగింపు సాధ్యం కాదు. దాంతో రాయితీల భారం మోయలేక ప్రభుత్వం చాలిచాలని విధంగా వంపిణి చేస్తోంది. ఒక్కొక్కరికి 5 కిలోల బియ్యం, అర కిలో పంచదార., అప్పుడప్పుడు కిలో కందివప్పు మహానైవేద్యంగా అందిస్తోంది. ఏదొాక కొంత్రిలతో కుటుంబ నభ్యుల నంఖ్య తగ్గిన్తున్నారు. ఒక్కొక్కవ్యక్తికి 5 కలోల బయ్యం, అర కిలో వంచదార నెలరోజులు నరిపోతుందా? ఇక అర్హత ఉండి కార్డులేనివారు., కార్డు ఉన్నా సరిపోనివారు బయట నల్ల బజారులో అధిక ధరకు కొనుగోలు చేన్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో బియ్యం కిలో 40 రూ॥ల పైమాటే .కిలో ఒక రూ॥బయ్యం బయట బ్లాక్‌లో 10నుండి12 రూ॥లకు దొరుకుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో బియ్యం కిలో 40 రూ॥ల కొనుగోలు చేయలేనివారు బ్లాక్‌లో 10 రూ॥ల బియ్యం కొనుగోలుచేసి బ్రతుకుబండి ఈడుస్తున్నారు. వీళ్ళ దృష్టిలో అక్రమాలకు పాల్పడే రేషన్ డీలర్లు, రైస్ మిల్లర్లు, అవినీతికి పాల్పడే అధికారులు , తమ బ్రతుకులు అలా కావటానికి కారకులైన రాజకీయ

మిగతా 3వ పేజిలో

## మద్యం మరణాలకు అంతం ఎపుడు ?

మన రాష్ట్రంలో మద్యం ఎన్నో కుటుంబాలలో చిచ్చు పెడుతోంది మరెందరి జీవితాలనో ఆహుతి చేస్తోంది. మద్యం అలవాటు కారణంగా ఆ వ్యక్తి ఒక్కరి జీవితానికి ఏదైనా హాని జరిగితే అంతగా బాధపడవలసిన అవసరం లేదు. ఎందుకంటే చేతులారా చేసుకున్నది కాబట్టి. కాని తాగుబోతుల కారణంగా అమాయక జీవితాలెన్నో ఆహుతి అవుతున్నాయి. మద్య నిషేధ చట్టం తెచ్చి దానిని ఖచ్చితంగా అమలు జరిపితే దాదాపు 80 శాతం నేరాలు తగ్గిపోతాయి. కాకపోతే మద్య సేవనం, విక్రయాల కేసులు కొంత శాతం అదనంగా నమోదు కావచ్చు. ే మద్యం విక్రయాల కారణంగా వచ్చే వేలాది కోట్ల రూపాయల ఆదాయం ఎందరి జీవితాలనో ఛిన్నాభిన్నం చేస్తోంది. ఎన్నో చట్టబద్ధ వ్యాపారాలు ఉండగా అవన్నీ కాదని జీవితాలలో చిచ్చుపెట్టి, అమాయక జీవితాలను ఆహుతి చేసే ఈ నీచమైన మద్యం వ్యాపారమే పలువరికి కావాల్సి వచ్చింది. ఇది ఒక రకంగా శవాలపై వ్యాపారం చేయటం కాదా ? కొన్ని సంవత్సరాల క్రితం 1995లో మన రాష్ట్రంలో కొంత కాలం మద్య నిషేధ చట్టం అమలులో ఉండేది. అయితే అది ఆచరణలో విఫలమయిందని ఆ చట్టాన్ని రద్దు చేసారు. మద్య నిషేధ చట్టం అమలులో ఉండగా అనధికార విక్రయాల ద్వారా ఎందరో కోట్లు గడించారు. ఆ లెక్కన అలా అడ్డదారుల్లో కోట్లాది రూపాయలు ప్రజాధనం కొల్లగొట్టేవారు ఇప్పటికి ఉన్నారు. చట్టం సక్రమంగా అమలు జరగటం లేదని అసలు చట్టాన్నే రద్దు చేయటం ఎంత వరకు సబబు? భారత శిక్షా స్మృతి సైతం సక్రమంగా అమలు జరగటం లేదు. అందుకని ఇండియన్ పీనల్‌కోడ్‌ని రద్దు చేస్తారా?

ఇక మద్యం వ్యసనం కారణంగా జరుగుతున్న నేరాలు, ఘోరాలు ఎంతో దారుణంగా ఉంటున్నాయి. కొన్ని వార్తలు పరిశీలిస్తే...... మద్యం మత్తులో డబ్బుకోసం వేధించటమే కాకుండా ఒక తాగుబోతు (అంటే ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే గౌరవ మందు వినియోగదారుడు) వావి వరుసలు మరిచి పూజించాల్సిన, జన్మనిచ్చిన కన్న తల్లినే చెరచపోయాడు. ఈ దారుణానికి తల్లడిల్లిన ఆ మాతృదేవత తనయుడికి

మిగతా 2వ పేజిలో

సంపాదకీయం

# దారితప్పిన పబ్లిక్ సర్వెంట్లపై చర్యలకు అనుమతి నిభంధన అవసరమా?

విధి నిర్వాహణలో అవినీతి ,అధికార దుర్వినియోగం, నేరపూరిత కుట్ర తదితర చర్యలకు ముందస్తు అనుమతి తీసుకోవాలి. అనుమతి అనేది నిజాయితీగా, భాధ్యతాయుతంగా విధులు నిర్వహించే వారిని ప్రతీకార చర్యలలో భాగంగా కేసులతో ఇబ్బందులకు గురిచేయకుండా రక్షణగా ముందస్తు అనుమతి నిభంధన రూపొందించారు. కాని ఇపుడు ఆ అనుమతి నిభంధన అవినీతికి తెగబడేవారికి , విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడేవారికి గొడుగుగా ఉపయోగపడుతున్నదని ఆరోపణలు ఉన్నాయి.అధికార దుర్వినియోగం అనేది విధినిర్వాహణలో భాగం కాదని సుప్రీంకోర్టు అనేక కేసుల్లో స్పష్టం చేసింది.అయితే అనుమతి అవశరం లేదనేది గుంపగుత్తగా అందరికి వర్తించదని ఏ కేసుకి ఆ కేసులో నిర్ణయం తీసుకోవాల్సిఉంటుందని వెలిక పెట్టింది.దాంతో ఒక నిర్ణయంలో అధికార దుర్వినియోగం జరిగిందని రుజువులు ఉన్నాగాని కేసు దాఖలుకు హైకోర్టుని ఆశ్రయించక తప్పదు.అలా కాకుండా అధికార దుర్వినియోగానికి ,నేరమూరిత తప్పిదాలకు ఆధారాలు ఉంటే అనుమతి అవశరం లేదని తగు సవరణలు చేస్తే కొంతవరకు అధికార దుర్వినియోగానికి అడ్డుకట్ట వడుతుందని వలువురి అభిప్రాయంగా ఉంది.

అలాగే అవినీతిని అరికట్టడానికి వరిష్మమైన చట్టాలతోపాటు ఉన్న చట్టాలు ఖచ్చితంగా అమలుజరిగేలా చూడాలి. ముఖ్యంగా చట్టాల అమలు జరిపే సంస్థలకు , వాటి పెద్దలకు భాధ్యత , జవాబుదారి ఉండాలి. ప్రస్తుతం అది కొరవడటంతో అనేక అవినీతి వ్యవహారాలకు, అక్రమాలకు , అధికార దుర్వినియోగానికి చట్టబద్ధత లభిస్తోంది.దాంతో అవినీతి నిర్మూలన సంగతి ఎలాఉన్నా అవినీతిని వెలుగులోకి తెచ్చిన పౌరులు అనేక కష్టనష్టాలకు గురవుతున్నారు.ఈ పరిస్తితి తొలగించాలంటే అనేక కేంద్ర, రాష్ట్ర చట్టాలలో సవరణలు తవ్వనిసరి.ఉదావారణకు వినియోగదారుల రక్షణ చట్టం., సమాచార హక్కు చట్టం, మానవ హక్కుల చట్టం,ఏపి.లోకాయుక్త చట్టం,ప్రెస్ కౌన్సిల్ చట్టం, తదితర అనేక చట్టాలలో వలు మార్పులు చేర్పులు చేయాల్సిఉంది.ఈ చట్టాలలో సదుద్దేశ్యంతో చేసే చర్యలకు రక్షణ పేరుతో సహజంగా ఒక నిభంధన ఉంటుంది.అలాగే ఆయా చట్టాలు అమలుచేసే పెద్దలు ఎంతగా అవినీతికి పాల్పడినాగాని ప్రాసిక్యూషన్ చర్యలు ఉండవు.వదవినుండి తొలగించే నిభంధన మాత్రమే ఉంటుంది. ఆ తొలగింపు సైతం ఎంతో క్లిష్టమైన, సుదీర్ఘ ప్రక్రియ ఉంటుంది.దాంతో కొందరు పెద్దలు తీవ్రస్తాయిలో అవినీతికి పాల్పడుతున్నారు. మరికొందరు నిర్లక్ష్యంగా, భాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. అందువలన అధికార దుర్వినియోగం జరిగినట్లు రుజువులు ఉంటే నేరుగా బాధితులు ఎవరైనా సివిల్ ,క్రిమినల్ చర్యలు చేపట్టటాన్కి వీలుగా ఆయా చట్టాలలో తగు సవరణలు చేయాల్సిన అవశరం ఎంతైనా ఉంది.

ఈ సందర్భంగా ఒక అధికార దుర్వినియోగ సంఘటన వరిశీలిస్తే...అవినీతి,అధికార దుర్వినియోగం,నిర్లక్ష్యం తదితర ఫిర్యాదులపై విచారణ జరిపి తగు చర్యలు సూచించే లోకాయుక్త సంస్థలో దాఖలైన ఫిర్యాదు ఒక ఫిర్యాదుని విచారించిన ఉప-లోకాయుక్త వాదనల స్థాయిలో వాదనల నిమిత్తం స్వయంగా హాజరు కావాలని ఫిర్యాదికి నోటీసు జారీచేసారు.దాంతో ఫిర్యాది తన అనారోగ్యం కారణంగా హాజరు కాలేకపోతున్నానని ,కనుక,వ్రాత పూర్వక వాదనలు, అభ్యర్ధనలు దాఖలు చేస్తున్నానని విన్నవించుకున్నారు. అయితే ఫిర్యాది అభ్యర్ధన తిరస్కరిస్తూ,తదుపరి వాయిదాకు వాదనల నిమిత్తం స్వయంగా తనవద్ద హాజరు కాకపోతే అరెస్టు వారెంటు జారీచేయాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ సమన్లు జారీచేసారు.దాంతో ఆర్ధిక, అనారోగ్య ఇబ్బందులు ఉన్నాగాని ఫిర్యాది హాజరు అయ్యారు.అయినాగాని పబ్లిక్ సర్వెంట్లపై తీసుకున్న చర్యలుసైతం ఏమిలేవు.దానిపై అధికారం కలిగిఉన్న రాష్ట్ర గవర్నర్‌కి, మానవ హక్కుల కమీషన్‌కి ఫిర్యాదు చేయగా విచారణకు నిరాకరించారు. ఫిర్యాది వాదనలకు హాజరు కాకపోతే వారెంటు జారీ చేయటమనేది ప్రపంచంలో ఎక్కడా జరగదు.లోకాయుక్త నిర్ణయాలపై ఎక్కడా ప్రశ్నించకూడదని ఆ చట్టంలో ఉన్న ఒక నిభంధన అధికార దుర్వినియోగానికి వారధిగా నిలిచింది.

## మద్యం మరణాలకు.....

1వ పేజి తరువాయి

పరలోక ప్రాప్తి కల్పించింది. అలాగే మరొక తాగుబోతు మద్యం మత్తులో ప్రతిరోజు హింసిస్తుంటే, ఆ నరకం భరించలేక ఒక ఇంటి ఇల్లాలు తన ఇరువురు చిన్నారులను చంపి, తానుకూడ ఆత్మహత్య చేసుకుని మద్యం జాడలేని మరొక లోకానికి చేరింది. ఈ విధంగా ఎన్నో వినలేని ఘోరాలు మద్యం కారణంగా చోటు చేసుకుంటున్నాయి. సహజంగా ఏ నేరం చేయాలన్నా నేరగాళ్ళకి మద్యం కావాలి. రాజకీయ నాయకులకు నేరగాళ్ళు కావాలి. మద్యానికి, నేరగాళ్ళకి, రాజకీయ నాయకులకు విడదీయలేని గట్టి అవవిత్ర బంధం పెనవేసుకొని ఉంటుంది. ముఖ్యంగా ఎన్నికలలో మద్యం ప్రధాన పాత్ర పోషిస్తుంది. అందువలన రాజకీయ పార్టీలు సహజంగా సంపూర్ణ మద్య నిషేధం అమలు జరుపుతామని హామి ఇవ్వరు. మద్యాన్ని నియంత్రిస్తామని లేక బెల్టు షాపులు తొలగిస్తామని మాత్రమే రాజకీయ నాయకులు చపుతారు. ముఖ్యంగా సమాజాన్ని పట్టి పీడిస్తున్న అతి ముఖ్యమైన

మిగతా 4వ పేజిలో

# కొందరి అవినీతి..

1వ పేజి తరువాయి

నాయకులు కనిపించే ప్రత్యక్ష దైవాలు .అవినీతి అక్రమాలు లేకపోతే ఆమాత్రం బ్లాక్‌లో సైతం దొరకక అర్ధ ఆకలితో జీవితాలు ముగించాల్సి వస్తుంది. ఇక వంట గ్యాస్ విషయంలో 14 కలోల సిలెండర్ గ్యాస్ ఒకేసారి కొనలేనివారు,అనలు గ్యాస్ కనెక్షన్ లేనివారు ఒక కిలోనుండి 5 కిలోల వరకు చిన్న సిలెండర్‌లలో రెట్టింపు ధరకు బ్లాక్‌లో కొనుగోలు చేస్తున్నారు. వాళ్ళ సంఖ్య తక్కువేమి కాదు.వీళ్ళకు గ్యాస్ ఎలా లభిస్తోంది.?అక్రమాల డీలర్ల, అవనీతి అధికారుల చలవే కారణం.రాజకీయ మద్దతు లేకుండా దీపం కనెక్షన్ రాదు. అలాగని సాధారణ కోటాలో 2 వేల రూ॥లు వెచ్చించి కొనలేరు.అందువలన కిలో, 2 కిలోలు వంటగ్యాస్ బ్లాక్‌లోకొని జీవితాలు వెళ్ళబుచ్చేవారికి అక్రమాల డీలర్లు , అ'వినీతి అధికారులు , రాజకీయ నాయకులు దైవం కంటే ఎక్కువ. వాళ్ళ దయవల్ల వీళ్ళు బ్లాక్‌లో అయినాగాని కొని బ్రతకగలుగుతున్నారు.అయితే ఇటీవల ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం చిన్న సిలెండర్లలో సబ్సిడీ వంటగ్యాస్ సరఫరా చేస్తామని చెవుతోంది.దానికి ఎన్ని షరతులు విధిస్తారో తెలీదు.షరతుల పద్మవ్యూహం నుండి బయటపడి చిన్న సిలెండర్లో గ్యాస్ పొందేభాగ్యం ప్రస్తుతం బ్లాక్‌లో కొంటున్న అభాగ్యులకు దక్కుతుందో లేదోవాళ్ళ అనుమానం వేచిచూడాలి.అలాగే చౌక దుకాణాల్లో కొలతల్లో మోసాలు నివారించటానికి ఈ పాస్ యంత్రాలు ప్రవేశపెట్టారు. అయితే శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లు కొందరు డీలర్లు ద్దానికి విరుగుడు కనిపెట్టారు. కొందరు డీలర్లు బియ్యం ఒక ప్లాస్టిక్ గోతాంలో ఎలక్ట్రానిక్ కాటాలో ఉంచుతారు.సరియైన కాటా ఉంటుంది కాబట్టి కంప్యూటర్‌లో ఓకె అవుతుంది.ఆ తర్వాత కందిపప్పు, పంచదార వగైరా అదే విధంగా కాటావేసి పక్కన పెడతారు. కంప్యూటర్‌లో సరకులకు నగదు రసీదు వచ్చిన తర్వాత కాటా వేసిన సరకు ఇవ్వరు.యధాప్రకారం రేకు డబ్బాతో కొలిచి నరకు ఇన్నున్నారు.అంటే ప్రభుత్వం దృష్టిలో ఎలక్ట్రానిక్ కాటా వేసి ఇచ్చారు.కాని వాస్తవానికి పాతకాలం పద్ధతిలో రేకు డబ్బాతో నరకు కొలిచి ఇ స్తున్నారు.అయినాగాని చచ్చినోడి పెళ్ళికి వచ్చిందేలక్కు అని నర్దకుపోవాల్సిన దుస్థితి వినియోగదారులది. ఎంత అధునాతన ప్రక్రియ చేవట్టినాగాని క్లో ల త్ ల లో ఎ ా నా ల ం అరికట్టలేకపోయారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించటం అవసరమే. చట్టంపట్ల బెదురు లేకపోతే ఎత్తుకు పైఎత్తులు వేస్తుంటారు. ప్రభుత్వం అభానుపాలు అవుతుంది.చట్ట భయంలేకుండా ఎన్ని వద్ధతులు అవలంభించినాగాని ఫలితాలు ఇలాగే ఉంటాయి.ఒకవేళ ఎవరైనా ఎలక్ట్రానిక్ కాటాలోనే సరకు ఇవ్వాలని పట్టుపడితే డీలరు ,అధికారులు ఏకమై ఏదొక కొర్రితో కార్డు రద్దుచేసి అనలుకే ఎనరుపెడతారు.మరల కార్డు పునరుద్ధరించుకోవాలంటే కొన్ని సంవత్సరాలపాటు ఏదొక రాజకీయపార్టీ జండాలువోయాలి. లేదా 20 వేల రూ॥లదాకా ఖర్చుచేసి హైకోర్టుని ఆశ్రయించాలి.ఈ ఖర్చుతో పోల్చుకుంటే డీలర్ రేకుడబ్బాతో సరకు ఇవ్వటం వలన వచ్చే నష్టం చాలా స్వల్పం.కాబట్టి అసలు సరకు లేదనకుండా చిల్లి రేకుడబ్బాతో అయినా సరకులు ఇస్తున్నారు కాబట్టి డీలరు,అధికారులు మానవులలో మహనీయులు,త్యాగమూర్తులుగా గోచరిస్తారు బాధితులకి..కాగా, అవినీతి అరికట్టే దిశగా చర్యలు చేవడతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తరచుగా వాగ్దానాలు చేస్తుంటాయి.అడపాదడపా కొత్త చట్టాలు చేయటం , పాత చట్టాలకు నవరణలు చేయటం చేస్తుంటాయి. అయితే వాటిలో ఎక్కడో సూదిమొనంత బెజ్జం ఉంటుంది.దాన్ని అక్రమార్కులు పెద్ద సొరంగంగామార్చి దర్జాగా జారిపోతారు.వాస్తవానికి చట్టాలు ఖచ్చితంగా అమలుజరిగితే కొత్త చట్టాలు అవసరం లేదు.చట్టాల అమలుకి ప్రతిభంధకంగా ఉన్నవి ఏమిటో ప్రభుత్వాలకు తెలును, బాధితులకు అనుభవపూర్వకంగా తెలును.కాని ప్రభుత్వాలు వాటిని తొలగించటానికి ప్రయత్నం చేయవు.ముఖ్యంగా న్యాయస్థానాలు అంటే న్యాయమూర్తుల, సిబ్బంది కొరత, అలాగే దర్యాప్తు సంస్థల్లో సైతం అదే సమస్య.తదువరి ,ఒక సాధారణ పౌరునికి ఏదైనా విషయంలో చట్ట ఉల్లంఘన జరిగితే భారత శిక్షాస్మృతి, అవినీతి నిరోధక చట్టం, అనేక ఇతర చట్టాల క్రింద ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టే అవకాశం ఉంది. కాని అందుకు ప్రభుత్వ అనుమతి కావాలి.ఆధారాలు ఉన్నాగాని ప్రాసిక్యూషన్‌కి అవకాశంలేని ఈ నిభంధన రద్దుచేస్తే చట్టాలకి నగం ఊపిరి పోసినట్లు అవుతుంది.ప్రభుత్వ, ప్రభుత్వ రంగ నంస్థలు ,అర్ధన్యాయస్థానాలు, న్యాయస్థానాలు వాటి సిబ్బంది చట్టాన్ని నిర్వీర్యం చేసినా , నిర్లక్ష్యం చేసినా, లేక అధికార దుర్వినియోగంచేసినా వేలాది రూ॥లు ఖర్చుచేసి హైకోర్టుని ఆశ్రయించటం ఒక్కటే ఇప్పుడున్న ఏకైక చట్ట పరమైన అవకాశం.ఈ విధానానికి స్వస్తిచెప్పి కనీస ఆధారాలు ఉంటే నేరుగా, వ్యక్తిగతంగా వినియోగదారుల ఫోరాల్లో మాదిరి క్రిమినలె కోర్టుల్లో లేక అవినీతి నిరోధక కోర్టుల్లో సాధారణ పౌరులు ఎవరైనా కేసు దాఖలు చేయటానికి వీలుగా ఆయా చట్టాలలో నవరణలు చేస్తే అపుడు చట్టాలు ఖచ్చితంగా , నక్రమంగా అమలు అవుతాయి.ఆ అవకాశాలు లేకపోవటం వలన చట్టాలు , న్యాయం సంపన్న వర్గాల ఆస్తిగా కొనసాగుతున్నాయి. ఉదాహరణకి..ఒక జిల్లాలో ఉచితంగా పంపిణీ చెస్తున్న ఒక చిన్న పత్రికపై గిట్టని ఒక వ్యక్తి దాఖలు చేసిన ఫిర్యాదుపై లేనిలోపాలు వెతికి 4 నిభంధనలు ఉల్లంఘించారని రెవిన్యూ డివిజనల్ అధికారి నదరు పత్రిక డిక్లరేషన్ రద్దుచేసారు.ఆ లోపాలు ఏమిటో , అందుకు రుజువులు ఏమిటో రద్దు ఉత్తర్వులో పేర్కొనలేదు.ఫిర్యాదు అందగానే ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండేనిమిత్తం పత్రిక వైవునుండి 5 వేల రూ॥లు మామూళ్ళు రాబట్టాలని చేసిన ప్రయత్నాలు విఫలం కావటంతో , ఫిర్యాదుదారునుండి 3 వేల రూ॥లు సంభావన స్వీకరించి డిక్లరేషన్ రద్దు చేసారు. దాంతో ఫిర్యాది తగని పనిచేసి శత్రువుపై పగ తీర్చుకున్నాడు. హైకోర్టుకు వెళ్ళాలంటే 20 వేల రూ॥లున్యాయవాదికి ఖర్చుచేసినాగాని తన దురాలోచన నఫలీకృతం అయ్యే అవకాశం లేదు. అందువలన అక్రమ ఫిర్యాదుదారుని దృష్టిలో అవినీతికి పాల్పడి తన దుర్మార్గానికి నహకరించిన అధికారులు చిరస్మరణీయులు., కారణ జన్ములు .( అంటే ఇలాంటి వనులు చేయటానికే జన్మించినవారు). ఇక పత్రిక యాజమాన్యం అక్రమంగా డిక్లరేషన్ రద్దుచేసిన ఆర్‌డిఓ పై హైకోర్టుని ఆశ్రయించాలంటే న్యాయవాదికి 20 వేల రూ॥లు ఖర్చులు చెల్లించి న్యాయం కొనుగోలు చేయాలి.లేదా ఇంకొక ప్రత్యామ్నాయ మార్గం సైతం ఉంది.మొదట్లో అధికారులు ఆశించిన ప్రకారం ఇపుడు 5 వేల రూ॥లు నజరానా చెల్లించుకుంటే , రద్దుచేసిన డిక్లరేషన్ నిరభ్యరంతంగా పునరుద్ధరిస్తామని అభయమిచ్చారు.అంటే అవినీతిలో సైతం కనికరం చూపించటం అంటెఇదే.పత్రిక యాజమాన్యం దృష్టిలో అవినీతి అధికారులు న్యాయస్థానంకంటే మంచివారు. వాస్తవంగా ఐపిసి క్రింద, ఏసిబి చట్టం క్రింద నేరుగా కోర్టులో కేసు దాఖలు చేసే అవకాశం చట్టపరంగా ఉంటే అధికారులకు చట్టంపట్ల బెదురు ఉంటుంది.

## మద్యం మరణాలకు.....

2వ పేజి తరువాయి

సమస్యలు రెండు చెప్పకోవచ్చు. ఒకటి అవినీతి, రెండవది మద్యం. కాని ఈ రెండింటిపై అనేక రాజకీయ పార్టీల మనుగడ ఆధారపడి ఉంది. ఈ కారణంగా మద్యం లేని అవినీతి రహిత సమాజాన్ని మనం ఊహించలేము. అవినీతి, మద్యానికి వ్యతిరేకంగా చర్యలు చేపడతామని హామి ఇచ్చే లోక్‌సత్తా వంటి రాజకీయ పార్టీలను, ఇతర రాజకీయ నాయకులను ఓటర్లు అంగీకరించరు. వాళ్ళకి ఏనాడు అధికారం కట్టబెట్టరు. వాళ్ళగోల వాళ్ళది. వీళ్ళ చావు వీళ్ళది. మరణాన్ని అయినా స్వాగతిస్తారు కాని అవినీతికి, మద్యానికి వ్యతిరేకంగా పలువురు ఓటర్లు ఓట్లు మాత్రం వేయరు. వాళ్ళ జీవితాలు అలా కడతేరాల్సిందే.

ఇక సమాజంగా జరిగే నేరాలు కాకుండా మద్యం ప్రేరేపిత నేరాల్లో ముఖ్యమైంది గృహ హింస ఒకటి కాగా తదుపరి స్థానం దొంగతనాలు. ఇటీవల కాలంలో సాధారణ విద్య నుండి ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులు సైతం ఎందరో మద్యానికి దాసోహం అయి డబ్బులు కోసం గొలుసు దొంగతనాలు ఇతరత్రా నేరాలకి అలవాటు పడి నేరాలే ప్రవృత్తిగా కొనసాగుతున్నారు. మద్యం వ్యసనం కారణంగా ఎందరో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ నాశనం అవుతోంది. అలాగే గృహ హింస కేసుల్లో 90 శాతం మద్యం కారణంగా జరుగుతున్నవే. నమోదు అవుతున్న సంఖ్యకి సమానంగా ఫిర్యాదు చేయని కేసులు ఉంటున్నాయి. పరువు పోతుందని కొందరు, పోలీసు వ్యవస్థపై నమ్మకం లేక మరి కొందరు గృహిణులు గృహ హింస మౌనంగా భరిస్తున్నారే గాని పోలీసు రిపోర్టు ఇచ్చే ఆలోచన చేయటం లేదు. ఈ పరిస్థితి గృహ హింస బాధితుల సంఖ్య పెంచుతుంది. అందుకు చట్టపరమైన విషయాలలో అవగాహన కల్పించి స్వీయ రక్షణకి బాధిత గృహిణులను సన్నద్ధం చేయవచ్చు. అంటే ఒక నేరాన్ని నిరోధించటానికి వేరొక నేరాన్ని చేయమని ప్రోత్సహించడం ఉద్దేశ్యం కాదు. కాని ఆత్మ రక్షణకి సైతం చట్టాలు ఉన్నాయని గృహిణులకు ప్రభుత్వం భరోసా ఇవ్వగలగాలి. మద్యం బాధిత గృహిణులు సైతం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 100 నెంబరు పోలీసు సేవలు వినియోగించుకొని న్యాయం పొందవచ్చు.

ఇక మద్యం వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాగాని మద్యం కారణంగా జరిగే నేరాలు, ఘోరాలు నిరోధించటానికి రాష్ట్రంలోని అనేక జిల్లాలలో పోలీస్ అధికారులు విశేష కృషి చేస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై బహిరంగ ప్రదేశాల్లో మద్య సేవించే వారిని పోలీసులు నిర్బధంలోనికి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తున్నారు. దీంతో ఒక రాత్రంతా పోలీసు స్టేషనులో జాగరణ చేసి మార్నాడు కోర్టులో జరిమానా చెల్లించి బ్రతుకు జీవుడా అంటూ కొంపలకి చేరుతున్నారు. ఈ విధానం వలన ఒక రోజున్నా తాగుబోతు భర్తతో గొడవలు లేకుండా కుటుంబ సభ్యులు ప్రశాంతంగా ఉండగలుగుతున్నారు. ప్రత్యేక సిబ్బందిని నియమించి మధ్యాహ్నం, సాయంత్రం రాత్రి వేళల్లో తనిఖీలు చేయించి కోర్టులో హాజరు పరిస్తే కొంతవరకు గృహ హింస అరికట్టవచ్చు. తనిఖీలు ప్రతిరోజు నిర్వహించాలి.

లోగడ ఎందరో మద్యపాన ఉద్యమం చేపట్టారు. ఇప్పుడు అధికారికంగా మద్యపాన వ్యతిరేక చైతన్య కమిటి ఉన్నాగాని అది అంత క్రియాశీలకంగా లేదు. మద్యం మహిళల జీవితాల్లో చిచ్చుపెడుతున్నదున మహిళల పేరుతో మద్యం దుకాణాలు తెరవటానికి ఏ గృహిణి అంగీకరించకూడదు. మద్యం వ్యాపారం నిర్వహించకుండా ఆయా వ్యాపారస్తుల కుటుంబంలోని మహిళలు ప్రతిఘటించాలి. మరొక వ్యాపారం చేసుకునేలా ఒప్పించాలి. లేకపోతే ఆడదానికి ఆడదే శత్రువు అనే సామెత నిజమవుతుంది. సాటి మహిళల జీవితాల్లో కార్చిచ్చు రగిల్చి మద్యం వ్యాపారంతో తమ కుటుంబం బాగుపడాలని కోరుకోవటం ఏ స్త్రీ మూర్తికి తగదు. మద్యానికి వ్యతిరేకంగా ఉద్యమం, తిరుగుబాటు మొదటిగా మద్యం వ్యాపారుల కుటుంబంలోని మహిళలనుండే మొదలు కావాలి. ఎందుకంటే ఒక చెడుని అంగీకరించిన లేక ప్రోత్సహించిన తాత్కాలికంగా మద్యం వ్యాపారుల కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనాలు చేకూర వచ్చు. కాని రేపు ఇంకొకరి చెడు, స్వార్థం కారణంగా మద్యం వ్యాపారస్తుల కుటుంబాలు సైతం ఆహుతి కావచ్చు. ఈ నిజం విస్మరించిన కారణంగానే వీధికి ఒక బార్, అడుగుకి ఒక మద్యం దుకాణాలు వెలుస్తున్నాయి. ఈ సందర్భంగా మద్యం కారణంగా జరుగుతున్న ఘోరాలు గుర్తు చేసుకుంటే....... మద్యానికి బానిసై ఒక పుత్ర రత్నం తల్లిని వేధించడమే కాకుండా చెరచటానికి ప్రయత్నించి తల్లి చేతిలో దుర్మరణం పాలయ్యాడు. మరొక తాగుబోతు ఆగడాలు భరించలేక ఒక గృహిణి తన ఇద్దరు చిన్నారులను చంపి తానూ ఆత్మహత్య చేసుకుంది. భవిష్యత్తులో ఆ దుస్థితి తమకి రాదని మద్యం వ్యాపారుల కుటుంబాల మహిళలు గ్యారంటీగా చెప్పగలరా ? ఒకని మద్యం అలవాటు లోకం తెలియని ఇద్దరు చిన్నారుల జీవితాలను బలి తీసుకుంది. ఈ విషాద గాథలో చట్ట ప్రకారం నేరస్థుడు ఆ గృహిణి భర్త మాత్రమే. కాని పరోక్షంగా మద్యం వ్యాపారులు, వీరి కుటుంబాలు, ప్రభుత్వం, రాజకీయ నాయకులు బాధ్యులు. దేవుని దృష్టిలో వీళ్ళే మొదటి ముద్దాయిలు. అయితే మద్యం సేవించిన వారందరూ ఇలా నేరాలు చేస్తున్నారా అని ప్రశ్నించవచ్చు. అయితే అదొక దురవ్యసనం అని తెలిసి కొందరైనా ఇలా అకృత్యాలకు పాల్పడుతున్నారని తెలిసి ఆ మద్యం వ్యాపారమే ఎందుకు చేయాలి ? ఆ దుర్ఘటనలో మద్యం వ్యాపారులు, వారి కుటుంబాలు, పాలకులు, రాజకీయ నాయకులు అందరూ బాగున్నారు. కాని అభం శుభం తెలీని చిన్నారులు జీవితం అర్థాంతరంగా ముగిసిపోయింది. ఆ చిన్నారుల ఉసురు తీసింది ఎవరు ? ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఎవరికి ఏం జరిగితే మాకేమిటి అనుకుంటే మద్యం కారణంగా బలైన వేలాది అమాయకుల ఉసురు ఊరికే పోదు. ఇక మద్యం విక్రయాల ద్వారా లభించే వేల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వం ఎట్టి పరిస్థితిలో వదులుకోదు. కనీసం మద్యం కారణంగా జరుగుతున్న దారుణాలకి కఠిన శిక్షలైనా వుంటే కొంత వరకు ఊరట లభించ వచ్చు. మద్యం సేవించి చేసే ఏ నేరమైనా (చిన్నా, పెద్ద) బెయిల్ ఇవ్వదగని నేరంగా (నాన్ బెయిలబుల్) పరిగణిస్తూ చట్టాలలో తగిన సవరణలు చేయాలి. అలాగే ఆ నేరాలకి ఇపుడున్నవాటికంటే రెట్టింపు శిక్షలు, జరిమానాలు విధించాలి.